

Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

శనివారం, 28 సెప్టెంబర్ 2024

పేజీలు: 06


## పార్క్ ను సందర్శించిన పోచారం.

బాన్సువాడ, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్



బాన్సువాడ పురపాలక సంఘం పరిధిలోని కల్కి చెరువు వద్ద ఉన్న మల్టి జనరేషన్ పార్క్ ను శుక్రవారం సాయంత్రం తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సందర్శించి, అక్కడ ఉన్నా వసతుల గురించి పార్కుకు వచ్చిన వారిని అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## నూతన మండల విద్యాధికారికి సన్మానం.

రాజంపేట, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్

మండల విద్యాధికారిగా నియమికులైన పూర్ణ చందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులైనటువంటి పూర్ణ చందర్ కు మండల విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టడంతో శుక్రవారం రోజున మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మండలంలోని ఉన్న ఉపాధ్యాయులు ఎంఈఓ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ., మండల విద్యాధికారిగా నన్ను నియమించినందుకు చాలా సంతోషకరమని మండలంలోని ఉన్న పాఠశాలల్లో మౌలిక వసతులు విద్యార్థులకు మెరుగైన విద్య నాణ్యమైన భోజనం ఉపాధ్యాయుల సమయపాలన పై దృష్టి సాధించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏ సమస్యలు ఉన్న సకాలంలో పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేకూరుస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కొండ హనుమాన్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ప్రమాణ స్వీకారోత్సవం

- రుణమాఫీ కానీ రైతులందరికి త్వరలోనే రుణ మాఫీతో పాటు రైతులకు రైతు బరోసా.
- త్వరలోనే కేకేవై రోడ్డు పనులు.
- ఎమ్మెల్యే మదన్మోహన్ రావు, ఎంపీ సురేష్ షెట్కార్





ఎల్లారెడ్డి, సెప్టెంబర్27, సూర్య మేజర్ న్యూస్

రైతుల కోసం పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు అన్నారు. ఆయన శుక్రవారం ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం మహెూత్సవ కార్యక్రమానికి హాజరై నూతనంగా ఎన్నుకోబడిన మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మారెడ్డి రజిత వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ జొన్నల రాజు పాలకవర్గానికి పూలమాలలతో సత్కరించి ప్రమాణ స్వీకారం చేయించారు. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ముత్యపు రాఘవులు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ., రుణమాఫీ కానీ రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని వారికి త్వరలోనే రుణ మాఫీ చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. రైతు భరోసా కూడా రైతులకు త్వరలోనే అందిస్తున్నామని తెలిపారు. కమిషన్ల డబ్బుల కోసం పనిచేసే వ్యక్తి కాదని నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పార్టీకి కట్టుబడి పనిచేస్తానన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీకి కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం పనిచేసే వ్యక్తులను ఏదో రకంగా పార్టీ కాపాడు కుంటుందని పేర్కొన్నారు. ఎల్లారెడ్డి బస్టాండ్ ఆటో స్టాండ్ గా మారిందని, బస్టాండ్ పునర్నిర్మాణం కోసం రెండు కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. 400 సంవత్సరాల క్రితం నాటి పురాతనమైన లింగంపేట్ నాగన్న మెట్ల బావిని నా సొంత నిధుల నుండి 10 లక్షల రూపాయలతో పునరుద్ధరించి పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. అలాగే ఎల్లారెడ్డిలో ఉన్న మెట్ల బావిలను అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. గాంధారి మండల కేంద్రంలో ఐదు ఎకరాలలో మినీ స్టేడియం తీసుకురావడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని 35 కోట్లతో అద్భుతంగా రోడ్లకు శ్రీకారం చుట్ట బోతున్నమన్నారు. కరీంనగర్, కామారెడ్డి, ఎల్లారెడ్డి కేకేవై రోడ్డును ప్రధాన రహదారి పనులు తొందరగా ప్రారంభించాలని ఆర్అర్బీ మినిస్టర్ ను కోరడం జరిగిందన్నారు. ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం పాలకవర్గంతో కూడిన తీర్మానం ప్రపోజల్ పంపినట్లయితే అభివృద్ధికి తోడ్పడుతామన్నారు. అనంతరం జహీరాబాద్ పార్లమెంటు సభ్యుడు సురేష్ శెట్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిందని అన్నారు. రైతు రుణమాఫీ, సబ్సిడీ గ్యాస్, గృహలక్ష్మి, మహాలక్ష్మి పథకాలు నెరవేర్చిందన్నారు. రైతులకు ప్రభుత్వం చేసిన రుణమాఫీతో రైతులంతా హర్షం వ్యక్తం చేశారనన్నారు. మిగతా రైతులకు త్వరలోనే రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారని అలాగే రైతులకు రైతు భరోసా కూడా అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ ఎవరికైతే రాలేదో వారు దిగులు చేయవలసిన అవసరం లేదని, అధికారులను కలిసి ఏమైనా సాంకేతిక లోపం ఉంటే సరి చేసుకొంటే రైతు రుణ మాఫీ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నుకోబడిన డైరెక్టర్లు కంచర్ల శ్రీనివాస్ గుప్తా, ముప్పిడి

2

## మున్సిపల్ స్థలంలో అక్రమ నిర్మాణం...



భీమ్‌గల్ సెప్టెంబర్ 27,సూర్య మేజర్ న్యూస్ : ముందు రేకులు లోపల నిర్మాణం. కంటికి కనిపించకుండా తన అక్రమ నిర్మాణం కానిచ్చేస్తున్నాడు. ఇది భీమ్‌గల్ మున్సిపల్ కార్యాలయం వెనుకనే జరుగుతున్న పట్టించుకునే వారు కరువయ్యారు. ఇంత జరుగుతున్న అడ్డుకునే వారు లేక పోవడంతో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. భీంగల్ మున్సిపల్ కార్యాలయం వెనుక గుట్టను ఆనుకుని కాలి స్థలం ఉండేది. గతంలో ఈ స్థలంలో మార్కెట్ నిర్వహించారు. కొంతమంది కూరగాయల వ్యాపారులు మున్సిపల్ స్థలంలో తాత్కాలిక షెడ్ లను ఏర్పాటు చేసుకుని వ్యాపారం చేశారు. కొన్ని రోజుల నడిచిన తరువాత మార్కెట్ అక్కడి నుండి తరలించారు. మార్కెట్ నిర్మాణం పూర్తి చేసి వ్యాపారులకు గదులు కేటాయిస్తామని తెలిపారు. తీరా మార్కెట్ పూర్తి కాక పోవడంతో వ్యాపారులు ఎవరికి అనుకూలంగా ఉంటే అక్కడే వ్యాపారం చేసుకుంటున్నారు. దాంతో గతంలో తాత్కాలిక షెడ్ లు ఉన్న స్థలాన్ని కబ్జా చేస్తున్నారు కొందరు. బయటకు తాత్కాలిక షెడ్ కనిపించే విధంగా ఉంచి లోపల మాత్రం పేర్మినెంట్ నిర్మాణం చేస్తున్నారు. విలువైన స్థలం కబ్జా అవుతున్నా పట్టించుకొక పోవడం పై విమర్శలు వస్తున్నాయి. ఈ విషయం పై వివరణ కోరెందుకు మున్సిపల్ కమీషనర్ ను 7207025505 నెంబర్ కు ఫోన్ చేయగా కమీషనర్ ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

## ఘనంగా ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ ప్రమాణ స్వీకారోత్సవం

( మొదటి పేజీ తరువాయి )





హరి నారాయణ గుప్తా, అకిడి గంగారెడ్డి, గాదె తిరుపతి, నును గొండ శ్రీనివాస్, మాజీ సొసైటీ చైర్మన్, బొండ్ల సాయిలు, ఎల్లారెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యం,మాజీ జెడ్పిటిసిలు ఉష గౌడ్, సామెల్, కృష్ణ గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్, లింగంపేట్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్, టీపీసీసీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయొద్దిన్, గాంధారి మండల అధ్యక్షుడు మోహన్, నాగిరెడ్డిపేట్ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, లింగంపేట్ మాజీ జెడ్పిటిసి శ్రీలత సంతోష్ రెడ్డి, లింగంపేట్ డిసిప్లెన్ కమిటీ అధ్యక్షులు వంజరి ఎల్లమయ్య, మండల ఉపాధ్యక్షుడు నారగౌడ్, లింగంపేట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,కాంగ్రెస్ నాయకులు దూరిశెట్టి అశోక్, సాజిత్, అరిఫ్, రంజిత్, దేశ్ ముక్ రాజు, వివిధ మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు సర్పంచులు జడ్పిటిసిలు సొసైటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని సొసైటీ కేంద్రంలోనే విక్రయించుకోవాలి

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 27



రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నటువంటి సొసైటీ కొనుగోలు కేంద్రంలోనే విక్రయించుకోవాలని సొసైటీ చైర్మన్ శేషు గారి భూమారెడ్డి అన్నారు. శుక్రవారం రెంజల్ మండలంలోని జూపల్లి ప్రాథమిక సహకార సొసైటీ మహాజన సభను చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. రైతులు తమ సొసైటీని మరింత లాభాల్లోకి తీసుకురావాలంటే ధాన్యాన్ని సొసైటీకి వడ్లను అమ్మినట్లయితే, సొసైటీ అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. సొసైటీ పరిధిలో ఉన్నటువంటి గ్రామాల వారు కూడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, హమాలి కొరత ఉండకుండా చర్యలు చేపడతామని, రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకోకుండా సొసైటీకి ఇవ్వాలన్నారు. సొసైటీకి సుమారు 28 లక్షలకు పైగా ఆదాయం ఉందని అన్నారు. సొసైటీ కి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మానం చేపట్టారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు కాశం సాయిలు,గంగాధర్, రాజారెడ్డి, ప్రతాపరెడ్డి, సాయిలు,రాంరెడ్డి,సాయమ్మ, రాజ్ కమార్, వరలక్ష్మి, సొసైటీ కార్యదర్శి జీవన్ రెడ్డి, రైతులు గోపాల్ రెడ్డి, బాబన్న, జబ్బర్, లింగారెడ్డి, సంతోష్, మహేష్ ,పోశెట్టి, గంగారాం, సాయిలు, రాజు, సేల్స్ మ్యాన్ సాయన్న, ప్రతాప్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మహిళా సమైక్య ద్వారా చేపల పెంపకానికి సబ్సిడీ రుణాలు

బిక్కనూర్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ : మహిళా సమైక్య ద్వారా అర్హులైన వారికి చేపలు పెంచేందుకు సబ్సిడీ రుణాలు అందజేస్తామని ఇన్చార్జ్ ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి చెప్పారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక ఐకెపి కార్యాలయంలో చేపల పెంపకంపై మహిళా సమైక్య సభ్యులకు ఐకెపి సిబ్బంది అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా ఐకెపిడీపీఎం రమేష్ బాబు మాట్లాడుతూ మహిళా సమైక్య సభ్యులకు వ్యవసాయ పొలాలు ఉంటే పొలాల వద్ద చేపల చెరువులను నిర్మించుకోవాలని,



చేపల చెరువుల ఏర్పాటు కోసం ఒక్కో యూనిట్కు మూడు లక్షల వరకు రుణాన్ని అందజేస్తామని, 35% సబ్సిడీ ఉంటుందని, చేపల పెంపకం ద్వారా అధిక లాభాలు వస్తాయని అవగాహన కల్పించారు. చేపల పెంపకం పట్ల అవగాహన కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ ఆక్వా టెక్నికల్ సుధాకర్, జిల్లా మత్స్య శాఖ అధికారి రాజం, ఐకెపి ఏపిఎం శ్రీనివాస్, మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

## బోధన్ రూరల్ సీఐ గా బాధ్యతలు స్వీకరణ

బోధన్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్



నిజామాబాద్ జిల్లా బోధన్ రూలర్ సీఐగా విజయ్ బాబు బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన సీఐ నరేష్ హైదరాబాద్ బదిలీ అయ్యారు. బదిలీపై వెళ్తున్న సీఐ కి సన్మానం చేయడం జరిగినది. నూతనంగా చార్జ్ తీసుకున్న సిఐ కి స్వాగతం పలికారు.

## ఘనంగా గ్రామదేవతల పండుగ మహోత్సవం

### పాల్గొన్న పెద్ద పట్లోళ్ల దేవేందర్ రెడ్డి.

(మలిదశ ఉద్యమ ఫోరం డివిజన్ చీఫ్అడ్వైజర్, బాన్సువాడ)

బాన్సువాడ, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్



బోర్లం గ్రామంలో శుక్రవారం ఘనంగా గ్రామ దేవతల పండగను నిర్వహించడం జరిగింది. గ్రామ ప్రజలందరూ భాజ భజంత్రీల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామంలోని ఆడపడుచులు పెద్ద ఎత్తున బోనాలు తీయడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల పెద్ద మనుషులు, వివిధ యువజన సంఘాల సభ్యులు, గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామ పుర ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది. గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని గ్రామం ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని గ్రామ దేవతలకు వేడుకుని మొక్కలు చెల్లించుకోవడం జరిగింది.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం.

ఎడపల్లి, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్



ఎడపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శంకర్ నాయక్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఎంపీఓ మన్మోహన్ శాస్త్రి మాట్లాడుతూ., మండలంలోని గ్రామాల పంచాయతీలలో ఓటర్ సవరణ జాబితాను ప్రదర్శిస్తున్నారని, ప్రజలను చూసుకోవలసిందిగా కోరారు. దీంతోపాటు గ్రామాల పారిశుద్ధంతోపాటు, దోమల నివారణకై వివిధ చర్యలు చేపట్టాలని సెక్రటరీలకు సూచించారు.అనంతరం ఏపీవో శ్రీవాణి మాట్లాడుతూ బస్సులు సమయానికి రావడంలేదని, బోధన్ ఆర్టీసీ కంట్రోలర్ సుధాకర్ కు తెలిపారు. స్పందించిన కంట్రోలర్ సుధాకర్ బస్సులు సకాలంలో వచ్చే విధము గా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనూష, ఎంఈఓ సాయిలు, మెడికల్ ఆఫీసర్ షాఇస్తా పీర్దోస్, ఆయుర్వేద వైద్య అధికారి వెంకటేష్, ఏవో సిద్ధిరామేశ్వర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు.

బీర్కూర్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం రోజు బరంగేడిగి గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సంఘం అధ్యక్షుడు అన్న భూమయ్య మాట్లాడుతూ., కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలు కొనియాడుతూ తెలంగాణ ఉద్యమంలో ముందుండి నడిపినటువంటి కొండ లక్ష్మణ్ ఎన్నో తరాలు మరిచిపోకుండా సేవలను అందించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి గాజుల పండరి, పద్మశాలి మండల అధ్యక్షుడు ఢీకొండ రమేష్ , సభ్యులు గాజుల నరసయ్య, అన్న గంగారం, రచ్చ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మహత్యకు పాల్పడిన మహిళను కాపాడిన రైల్వే పోలీసులు

మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 27



మాచారెడ్డి కి చెందిన ప్రియాంకకు ఐదేళ్ల క్రితం బాన్సువాడకు చెందిన సంతోష్ తో వివాహమైంది. కాగా కొంతకాలంగా భర్త వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుందామని నిర్ణయించుకొని నిజామాబాద్ రైల్వే స్టేషన్ ఆత్మహత్యకు యత్నించగా రైల్వే పోలీసులు కాపాడినట్లు రైల్వే ఎస్ఐ సాయి రెడ్డి తెలిపారు.

# జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాలి.

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 27

జిల్లా స్థాయిలో నిర్వహించే పలు పోటీల్లో గెలుపొందినవారు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం రోజున స్థానిక కళాభారతి ఆడిటోరియంలో జిల్లా స్థాయి యువజనోత్సవములను కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., యువజనోత్సవాల సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులు సైన్స్ ఫేర్ నిర్వహించడం జరిగాయని, వాటిలో విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించారని తెలిపారు. అదేవిధంగా కల్చరల్ ప్రోగ్రాం లలో పాల్గొని ప్రతిభ కనబరచాల నీ అన్నారు. తొలుత పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిషన్ లను కలెక్టర్ తిలకించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా విద్యా శాఖాధికారి రాజు, జిల్లా యువజన అధికారి జగన్నాథ్, మున్సిపల్ కమిషనర్ సుజాత, జిల్లా సైన్స్ ఫేర్ అధికారి సిద్ది రామి రెడ్డి, పలువురు అధికారులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన.

రాజంపేట, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్



కలెక్టర్ సూచనల మేరకు రాజంపేట పిహెచ్‌సిలో సఫాయి మిత్ర సురక్ష శివర్స్ కింద (29) గ్రామ పంచాయతీ కార్మికుల కోసం ఆరోగ్య శిబిరాలు నిర్వహించబడ్డాయి. ఆరోగ్య తనిఖీలు మందులు అందించబడ్డాయి. అవసరమైన ల్యాబ్ పరిశోధనలు చేయడం ద్వారా వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అందరికీ చేతులు కడుక్కోవడం వంటి చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మికులు ప్రత్యేక అధికారిణి అపర్ణ, పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ విజయ మహాలక్ష్మి, ఎంపీడీఓ రాజేశం, కార్యదర్శి అశోక్ సూపర్‌వైజర్ గంగామణి మంజూర్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం

బాన్సువాడ, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ : బాన్సువాడ మండలం సోమేశ్వర గ్రామంలో ఓ ఇంట్లో ప్రమాదవశాత్తు సిలిండర్ పేలిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మవ్వ, కమలవ్వకు చెందిన రేకుల ఇంట్లో మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ప్రమాదవశాత్తు సిలిండర్ పేలింది. ఈ ప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోయి దగ్ధమైంది. ఇంట్లోని వస్తువులు, దుస్తులు, వంటపాత్రలు, బియ్యం పూర్తిగా కాలిపోయాయని బాధితుడు వాపోయాడు. ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరాడు.



# ఇటీవల కురిసిన వర్షాల వలన ప్రతిపాదించిన పనులను ప్రారంభించాలి.

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 27 : ఇటీవల కురిసిన వర్షాల వలన ప్రతిపాదించిన పనులను అక్టోబర్ 7 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం రోజున మినీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంలో కలెక్టర్ మాట్లాడుతూ., జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాల వలన దెబ్బతిన్న రోడ్లు, కాల్వలు, తదితర మరమ్మత్తుల పనులకు సంబంధించిన ప్రతిపాదనల మేరకు అక్టోబర్ 7 లోగా పనులు పూర్తిచేయాలని, అట్టి నివేదికలు సమర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుజాత, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూద్ అహ్మద్, వివిధ శాఖ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాల స్కూల్ బస్సులను తనిఖీ చేసిన ఆర్టీఏ అధికారులు

## ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపట్టాలని సూచించిన అధికారులు



సదాశివనగర్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ : రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు శుక్రవారం కామారెడ్డి ఆర్టీవో అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలలో మేరకు కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలో ప్రైవేట్ పాఠశాల లా బస్సులను ఆర్టీవో అధికారులు తనిఖీలు చేపట్టారు. జిల్లాలోని పలు పాఠశాలలకు చెందిన ప్రవేట్ పాఠశాలల బస్సులను ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మహేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ తరగతులు

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 27 : గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు మంచినీటిని అందించే సహాయకులకు శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందని డిఎల్పిఓ మధుకర్ అన్నారు. రెంజల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేష్ జాదవ్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. రెంజల్ మండలం, ఎడపల్లి మండలాలకి చెందినటువంటి ఆయా గ్రామాల సహాయకులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., ప్రభుత్వ అందిస్తున్నటువంటి మిషన్ భగీరథ మరియు మంచినీటి సరఫరా చేసే సహాయకులకు మరింత మెరుగైన సేవ చేయడానికి వారికి ప్రత్యేకంగా తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. మంచినీటి ప్రాముఖ్యతను మరియు దాని యొక్క విశిష్టత పై అవగాహన లక్ష్మీనారాయణ కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ మున్ని నాయక్, సూపరింటెంట్ శ్రీనివాస్, ఎంపీఓ రఫీ అహ్మద్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గబ్బర్ సింగ్, ఆయా గ్రామాల మంచి నీటి సహాయకులు పాల్గొన్నారు.



# అశాస్త్రీయమైన రేషనలైజేషన్ నిబంధనలు మార్చాలి.





ఎడపల్లి, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ : స్టేట్ టీచర్స్ యూనియన్ సభ్యత్వ నమోదు లో భాగంగా ఎడపల్లి మండలంలో వివిధ పాఠశాలలను సందర్శిస్తూ ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు సంవత్సరాల తరబడి కోరత ఉంటే, ప్రభుత్వం అశాస్త్రీయమైన రేషనలైజేషన్ ఉత్తర్వులను అమలు చేయాలని, పిల్లల సంఖ్యపరంగా ఉపాధ్యాయులను నియమించాలని,ఉత్తర్వులు ఇవ్వడం అసంబద్ధమని దానిని వెంటనే ఉప సంహరించు కోవాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ.ఎస్ ధర్మేందర్, చీమల శ్రీకాంత్ అన్నారు. 60 మంది విద్యార్థుల వరకు ఇద్దరే ఉపాధ్యాయులు బోధించాలని పేర్కొనడం అశాస్త్రీయమని. ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం తో సంబంధం లేకుండా ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు కేటాయించాలని, అన్ని ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడు పోస్ట్ మంజూరు చేసి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రమేష్,ఎడపల్లి మండల అధ్యక్షులు సురేందర్, రెంజల్ మండల అధ్యక్షులు హరి కృష్ణ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మోర్తాడ్ లో మహాజన సభ....

**మోర్తాడ్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్**

మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద శుక్రవారం మహాజన సభ నిర్వహించారు. సహకార సంఘం చైర్మన్ బద్దం అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఈ సభలో అర్ద సంవత్సర జమ, ఖర్చులు, వాటి వివరాలను సంఘ కార్యదర్శి కాశీరం రైతులకు చదివి వినిపించారు. అంతేకాకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు తో పాటు సన్నరకం, దొడ్డురకం వడ్లకు ఐదు వందల బోనస్ రైతులకు ఇవ్వాల్సిందిగా తీర్మానం చేయడం జరిగింది. జొన్న, సోయా పంటలను మార్కుఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని ఈ సభలో పాల్గొన్న రైతుల తో పాటు సహకార సంఘ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఎస్ ఏ ఓ, లోన్స్ కొత్తగా తీసుకొనే రైతులకు ఇవ్వాలని ప్రతిపాదించారు. ముందుగా ఏ ఎమ్ సి కమ్మర్ పల్లి డైరెక్టర్ గా నూతనంగా ఎన్నికైన భూతిపురం మహిపాల్, డి సి సి బి, మేనేజర్ శ్రీనివాస్ లను సన్మానించారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ మోత్కూ భూమన్న, సంఘం ఉపాధ్యక్షులు దడివే నవీన్, సభ్యులు ఎలాల భూంరెడ్డి, మహిపాల్, నాయికపు సాయన్న, కుంట అశోక్ రెడ్డి, భూమేశ్వర్, ముత్యాల లక్ష్మణ్, బాల మల్లేష్ తో పాటు సహకార సంఘం పరిధి గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## నిలిచిపోయిన బస్టాండ్ పనుల కోసం

# 2 కోట్ల రూపాయలతో పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్** : ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో బస్టాండ్ నిర్మాణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ పున ప్రారంభించారు. బస్టాండ్ నిర్మాణానికి నిధులు లేక మధ్యలో నిలిచిపోవడంతో ప్రత్యేక చొరవ తీసుకొని ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి బస్టాండ్ పనులు ప్రారంభించానన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., బస్టాండ్ నిర్మాణం కోసం రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. అలాగే ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో బస్ డిపో తీసుకురావడానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. 2 కోట్ల రూపాయలు మంజూరు చేయించి బస్టాండ్ పనులు తొందరగా పూర్తిచేసి ఎల్లారెడ్డి ప్రజల చిరకాల కోరికైన బస్టాండ్ నిర్మాణ పనులు త్వరగా చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి సామెల్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాగం గోపి కృష్ణ, యన్ యస్ యు ఐ యువజన నాయకుడు నాగం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ నాయకులకు బిఆర్ఎస్ అండగా ఉంటుంది

## రాష్ట్ర యూత్ ప్రతినిధి గంప శశాంక్

**బిక్కనూర్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్** : బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటుందని, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యూత్ ప్రతినిధి గంప శశాంక్ చెప్పారు. శుక్రవారం మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త చేపూరి రమేష్ ఇటీవల అనారోగ్యానికి గురైన విషయాన్ని తెలుసుకొని ఆయన ఇంటికి వెళ్లి యోగక్షేమాలు తెలుసుకొని, తక్షణ సహాయంగా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనారోగ్యం వచ్చినప్పుడు మనో ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామేశ్వర్ పల్లి గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు అనంత్ కుమార్ గౌడ్, యూత్ అధ్యక్షుడు కేతిమదు, సొసైటీ డైరెక్టర్ పైతరి స్వామి, మండల యువజన విభాగం అధ్యక్షులు బుర్రి రంజిత్ వర్మ, యూత్ నాయకులు మైలారం సురేష్, చేపూరి శ్రీనివాస్, చేపూరి చిన్న స్వామి, పెద్ద స్వామి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



# భారతీయ కిసాన్ సంగ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 27**

పాల్వంచ మండల భారతీయ కిషన్ సాంగ్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తోట సాయిలు గౌరవ అధ్యక్షుడిగా ఏసు రెడ్డి, ఉపాధ్యక్షులుగా గడ్డం రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తిరుపతిరావు, సహాయ కార్యదర్శిగా నిత్యానందులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సాయిలు మాట్లాడుతూ., తనకు బాధ్యత అప్పగించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.



# మార్కెట్ కమిటీ డైరెక్టర్ ను సన్మానించిన బాల్య మిత్రులు

**నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్.**



ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నూతనంగా ఎన్నికైన తెనుగు నాగేశ్వర్ శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా నాగేశ్వర్ బాల్యమిత్రులు శుక్రవారం ఆయనకు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., నాగేశ్వర్ భవిష్యత్తులో ఉన్నత పదవులు సాధించాలని వారు ఆకాంక్షించారు. మార్కెట్ కమిటీ పరిధిలోని రైతులకు అత్యుత్తమ సేవలు అందించి, మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షాకీర్, మహమ్మద్ ఫయాక్, నట్టా రమణ, సిద్ధి రాములు, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిష్ పాండ్ నిర్మాణపైన అవగాహన..

**రాజంపేట, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్**





రాజంపేట మండల మహిళా సమాఖ్య రాజంపేటలో ఫిష్ పాండ్ నిర్మాణపైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. చేపల పెంపకం నిర్వహణ విధి విధానాలు బ్యాంకు లోన్ సబ్సిడీ వివరాలను డిపి యం రమేష్ బాబు వివరించారు. సబ్సిడీ ప్రతి లక్ష రూపాయలకు 35 శాతం చొప్పున ఇవ్వబడుతుందని, ఒక యూనిట్ 3 లక్షల వరకు ఇవ్వవచ్చు అని, దీని ద్వారా ఒక లక్ష 5000 సబ్సిడీ వస్తుంది కావున లబ్ధిదారులు వీటిని ఉపయోగించుకొని వారి యొక్క పాదయాభివృద్ధిని సంపాదించుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో అల్లె భూమవ్వ నిర్వహిస్తున్న ఫిష్ పాండ్ ను సందర్శించడం జరిగింది. పై కార్యక్రమంలో ఎంపిడిఓ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి.

**భీమ్‌గల్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్**




భీమ్‌గల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ కోసం సర్వస్వం ధారపోసిన త్యాగశీలి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు అందించారని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ కోసం తపించిన బాపూజీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి కన్నె ప్రేమలత సురేందర్, మున్సిపల్ కమీషనర్ వై. రామకృష్ణ, కౌన్సిలర్ దారావత్ లింగయ్య, నాయకులు అబ్దుల్ రజాక్, మున్సిపల్ మేనేజర్ నరేందర్, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సహాయకులకు శిక్షణా తరగతుల నిర్వాహణ.

బీర్కూర్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్




బీర్కూర్ మండల పరిధిలోగల మిషన్ భగీరథ నీటిని గ్రామ సహాయకులకు రైతు నగర్ గ్రామంలో శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా ఉమ్మడి జిల్లాల మిషన్ భగీరథ ఎస్ ఈ రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ., గ్రామ సహాయకుల విధి నిర్వహణలో పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తులు ఏ విధంగా చేయాలో ఎక్కడ కూడా మిషన్ భగీరథ నీరు ఇబ్బందులు రాకుండా అందుబాటులో అందించే విధంగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ అనిల్ కుమార్, ఎంపీడీవో భారతి, ఎంపీఓ మహబూబ్, ఏఈలు జగదీష్ అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ బిల్డింగ్ మంజూరు చెయ్యించండి

భీమ్‌గల్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్



భీమ్‌గల్ మండల కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ కొరకు అనుమతి తో పాటు నిధులు మంజూరు చేయాలని ఎంపీ ధర్మపురి అరవింద్ ను సర్వసమాజ్ కమిటీ సభ్యులు కోరారు. శుక్రవారం కమిటీ ఆధ్వర్యంలో ఎంపీని కలిసి వినతి పత్రం అందజేశారు. పోస్ట్ ఆఫీస్ నిర్మాణం కొరకు స్థలం ఉన్నప్పటికి నిధులు, అనుమతి లేక నిర్మాణం జరగడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి భవన నిర్మాణం చేయించాలని కోరారు. అందుకు ఎంపీ సానుకూలంగా స్పందించినట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షులు శెవ్వ అశోక్, ఉపాధ్యక్షులు సందు గంగాదాస్, సభ్యులు నరేష్, మోహన్, నవీన్, గంగా మోహన్, ప్రతాప్, ప్రేమ్ కుమార్, కర్నె నర్సయ్య, పాండు, గంగాధర్, బాయి హన్మంతు, రావుట్ల రాజన్న తదితరులు ఉన్నారు.

## పోషక ఆహార పదార్థాలపై అవగాహన

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 27



అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాలను నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి తెలిపారు. రెంజల్ మండలంలోని తాడి బిలోలి లో శుక్రవారం అంగన్వాడి కేంద్రాలలోని పిల్లలు తల్లిదండ్రులు, పిల్లలకు పుట్టినరోజు కార్యక్రమాలు మరియు ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన చేయడం జరిగిందని, పౌష్టికాహారం గురించి గవర్నమెంట్ డెలివరీ ల గురించి మరియు కేవలం ముర్రు పాలు గురించి మరియు తల్లిపాల విశిష్టతను తెలిపారు అన్నారు. గర్భిణీలకు శ్రీమంతాలను చేపట్టారు. గర్భవతులు బాలింతలు తప్పని సరిగా ఆకుకూరలు, పండ్లు, పల్లిపట్టీలు వంటి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఏఎల్ఎంఎస్ సి కమిటీ సభ్యులు, ఐకెపి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్కండేయ మందిర్ లో లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి.

### ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల శంకర్ నేత

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ : కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని పద్మశాలి సంఘం భవనంలోనీ మార్కండేయ మందిరంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేనేత పద్మ సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల శంకర్ నేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం పెద్దలు పలువురు మాట్లాడారు. పద్మశాలి ముద్దుబిడ్డ అయిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషం గా ఉందని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తన మంత్రి పదవికీ(1969 సం. లోనే) రాజీనామా చేసిన మొట్టమొదటి ప్రజాప్రతినిధి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని, బాపూజీ నివాసం తెలంగాణ ఉద్యమానికి కేంద్ర బిందువు అని అన్నారు.



తెలంగాణ సాంస్కృతిక కేంద్రానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామనీ వారన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమం,పౌర హక్కుల(ముల్కి) ఉద్యమం, తెలంగాణ ఉద్యమం లో కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ కి భారత రత్న ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాం అని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత పద్మ సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల శంకర్ నేత, శేర్ల సోమేశ్వర్, తాటిశెట్టి శ్రీనివాస్, పద్మ పండరి, నామ శ్రీకాంత్, తమ్మల శ్యాంసుందర్, గుజ్జరి శంకర్, నాగుల నర్సింలు, గణపతి, కొంక ఆంజనేయులు మాడ దుర్గయ్య, చిలివేరి చంద్రమౌళి, గడిల వెంకటేశం, నామ లక్ష్మీకాంతం, షేర్ల రాజు, తుమ్మల నరసింహులు, సిలివేరి ఆగమయ్య,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి షబ్బీర్ అలీ ఫౌండేషన్ చేయుత

బిక్కనూర్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్



మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన షేక్ జైతున్ బి నిరుపేద కుటుంబం కావడంతో ఆమె మనువరాలు వివాహం నిశ్చయం కాగా, నిరుపేద కుటుంబం కావడంతో విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన షబ్బీర్ అలీ తన ఫౌండేషన్ ద్వారా 5 వేల 11 రూపాయలను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గన్నమనేని నరసింగరావు నిరుపేద కుటుంబానికి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల డిసిసిబి డైరెక్టర్ లింగాల కృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోతే రాజా నర్సింహారెడ్డి,, రాపర్తి రాజా గౌడ్, మోతే నరసింహారెడ్డి, జనగామ రవీందర్ గౌడ్, షేక్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 27 : స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు, కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రెంజల్ మండలం లోని ధూపల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ శనిగరం సాయ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చుంచుల బాబన్న కు పూలమాల శాలువతో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., బాపూజీ దేశానికి రాష్ట్రానికి ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టారన్నారు. బాపూజీ బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు కిష్టయ్య, ప్రభాకర్, దాము, సాయిలు, నరేష్ , సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి.

### ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుద్దాం : జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్.

కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 27 : తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కు అనుగుణంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా కామారెడ్డి కొత్త బస్టాండ్ సమీపంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డిఓ రంగనాథరావు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి చందర్ నాయక్ ,మున్సిపల్ కమిషనర్ సుజాత, పద్మశాలి సంఘం ప్రతినిధులు,



బట్టల సంఘం ప్రతినిధులు రమేష్ చాట్ల రాజేశ్వర్, లక్ష్మీనారాయణ, నర్సింలు, నరహరి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల గురించి అవగాహన కార్యక్రమం.

రాజంపేట, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్





రాజంపేట మండలంలోని అరగొండ జిల్లా పరిషత్ హై స్కూల్, బస్వన్నాపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్, ఎస్.పి.ఆర్.కె. స్కూళ్ళలో ప్రోగ్రాం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో సాధన సంస్థ కోఆర్డినేటర్ కొప్పుల రవి మాట్లాడుతూ., బాల్య వివాహాలు, బాల కార్మికుల గురించి, బాలల అక్రమ రవాణా గురించి, బాలలపైన వేధింపుల గురించి అవగాహన కల్పించడమైనది. షీటీం నెం. 8712686094, అత్యవసర పరిస్థితుల టోల్ ఫ్రీ నంబర్స్ 100, చైల్డ్ హెల్ప్ లైన్1098, బి.బి.ఎ 1800102722, సైబర్ క్రైమ్ 1930 కీ సమాచారం అధించాలని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు, సాధన సంస్థ కోఆర్డినేటర్ కొప్పుల రవి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నాడం జరిగింది.

## మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర చైర్మన్ కు వినతి

### కామారెడ్డి జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షుడు గాదం నారాయణ

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 27



కామారెడ్డి జిల్లాలోని మత్స్యకారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర మత్స్య కారా కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ కు కామారెడ్డి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ తో పాటు రంగా ఆంజనేయులు పందిరి రాజేష్ లతో పాటు పలువురు శుక్రవారం హైదరాబాదులో మత్స్య శాఖ రాష్ట్ర చైర్మన్ జిల్లా మత్స్య శాఖ సహకార సంఘం వినతి పత్రాన్ని సమర్పించారు. కలిసి తమ సమస్యలను విన్నవించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. మత్స్య కార్మికులకు చెరువుల్లో ఉచిత చేప పిల్లల విత్తనాలను పంపిణీ చేయాలని కోరారు ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేయాలని మెంబర్షిప్ నూతనంగా చేయించాలని వారు కోరారు.

## డ్రై డే ఫ్రైడే సందర్భంగా వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన.

### డాక్టర్ శరత్.

ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్





ఎల్లారెడ్డి పురపాలక కార్యాలయం అవరణలో మత్తా మాల పిహెచ్సి సిబ్బంది ఆధ్వర్యంలో డ్రై డే ఫ్రై డే సందర్భంగా శుక్ర వారం మెప్మా సిబ్బంది కి మున్సిపల్ కార్మికుల కోసం ఆరోగ్య శిబిరం ను శుక్ర వారం నిర్వహించారు. మత్తుమాల పీహెచ్సీ డాక్టర్ శరత్ కుమార్ ఆధ్వర్యంలో ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు వారికి మందులు అందించారు. అవసరమైన ల్యాబ్ పరిశోధనలు చేయడం ద్వారా వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు తెలిపారు. అందరికీ చేతులు కడుక్కోవడం వంటి చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారి శరత్ కుమార్, నాయకులు నును గొండ శ్రీని వాస్, విద్యాసాగర్, ఏఎన్ఎంలు, ఆశాలు, మెప్మా సిబ్బందితో పాటు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండ్లకు హక్కు పత్రాలు ఇప్పించండి.

**బీర్కూర్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్** : బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండలం బైరాపూర్, మల్లాపూర్ గ్రామాల డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులు హక్కు పత్రాలు ఇప్పించాలని శుక్రవారం సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతిపత్రం ఇచ్చారు. తాము ఎనిమిదేళ్ల నుంచి ఇళ్లల్లో ఉంటున్నామని, ఇప్పటివరకు హక్కు పత్రాలు ఇవ్వలేదని వివరించారు. ప్రభుత్వాలు మారిన తమ సమస్యలను ఎవరూ పట్టించుకోవడంలేదని వాపోయారు. సమస్యను పరిష్కరిస్తానని సబ్ కలెక్టర్ తెలిపినట్లు లబ్ధిదారులు తెలిపారు.



## ఆత్మహత్యకు పాల్పడిన మహిళను కాపాడిన రైల్వే పోలీసులు

**మాచారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 27**



మాచారెడ్డి కి చెందిన ప్రియాంకకు ఐదేళ్ల క్రితం బాన్సువాడకు చెందిన సంతోష్ తో వివాహమైంది. కాగా కొంతకాలంగా భర్త వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుందామని నిర్ణయించుకొని నిజామాబాద్ రైల్వే స్టేషన్ ఆత్మహత్యకు యత్నించగా రైల్వే పోలీసులు కాపాడినట్లు రైల్వే ఎస్ఐ సాయి రెడ్డి తెలిపారు.

## జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనాలి.

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి బ్యూరో, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 27

జిల్లా స్థాయిలో నిర్వహించే పలు పోటీల్లో గెలుపొందినవారు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం రోజున స్థానిక కళాభారతి ఆడిటోరియంలో జిల్లా స్థాయి యువజానోత్సవములను కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., యువజానోత్సవాల సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులు సైన్స్ ఫేర్ నిర్వహించడం జరిగాయని, వాటిలో విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించారని తెలిపారు. అదేవిధంగా కల్చరల్ ప్రోగ్రాం లలో పాల్గొని ప్రతిభ కనబరచాల నీ అన్నారు. తొలుత పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిషన్ లను కలెక్టర్ తిలకించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా విద్యా శాఖాధికారి రాజు, జిల్లా యువజన అధికారి జగన్నాథ్, మున్సిపల్ కమిషనర్ సుజాత, జిల్లా సైన్స్ ఫేర్ అధికారి సిద్ది రామి రెడ్డి, పలువురు అధికారులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన.

రాజంపేట, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్



కలెక్టర్ సూచనల మేరకు రాజంపేట పిహెచ్సిలో సఫాయి మిత్ర సురక్ష శివర్స్ కింద (29) గ్రామ పంచాయతీ కార్మికుల కోసం ఆరోగ్య శిబిరాలు నిర్వహించబడ్డాయి. ఆరోగ్య తనిఖీలు మందులు అందించబడ్డాయి. అవసరమైన ల్యాబ్ పరిశోధనలు చేయడం ద్వారా వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అందరికీ చేతులు కడుక్కోవడం వంటి చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మికులు ప్రత్యేక అధికారిణి అపర్ణ, పీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ విజయ మహాలక్ష్మి, ఎంపీడీఓ రాజేశం, కార్యదర్శి అశోక్ సూపర్వైజర్ గంగామణి మంజూర్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## సిలిండర్ పేలి ఇళ్ళు దగ్ధం

**బాన్సువాడ, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్** : బాన్సువాడ మండలం సోమేశ్వర గ్రామంలో ఓ ఇంట్లో ప్రమాదవశాత్తు సిలిండర్ పేలిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మప్ప, కమలవ్వకు చెందిన రేకుల ఇంట్లో మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ప్రమాదవశాత్తు సిలిండర్ పేలింది. ఈ ప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోయి దగ్ధమైంది. ఇంట్లోని వస్తువులు, దుస్తులు, వంటపాత్రలు, బియ్యం పూర్తిగా కాలిపోయాయని బాధితుడు వాపోయాడు. ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరాడు.

